క్లుప్తంగా

సమస్యల పరిష్కారానికి కృషి

నేరడిగొండ: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ రాథోడ్ సజన్ అన్నారు. మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అధికారులు తమ నివేదికలు చదివి వినిపించారు. వేసవి దృష్ట్యా గ్రామాలో తాగు నీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన రుక్మన్ సింగ్‌ను సన్మానించారు. జెడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీడీవో అబ్దుల్ సమద్, ఎంపీవో శోభన, వైద్యులు సద్దాం, ఎంఈవో భూమారెడ్డి, ఏవో భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

కైలాస్‌నగర్: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని పౌరసరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ రాథోడ్ బాబుసింగ్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట పాఠశాలల హెచ్‌ఎంలు షహేదా బేగం, ఉపాధ్యాయులు సంజయ్ దేశ్‌పాండే, రమేష్ యాదవ్, రవీ జబాడే, క్రిష్ణకుమార్ ఉన్నారు.

అవగాహన సదస్సు

బేల: మండల కేంద్రంలోని కీర్తన డిగ్రీ కళాశాలలో మంగళవారం నిరుద్యోగులకు, విద్యార్థులకు పీఎంఈజీపీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అధికారి అనసూయ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి ఉపాధికల్పన కార్యక్రమం లక్ష్యాలు, ప్రయోజనాలు, లబ్ధి పొందే విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరప్రసాద్‌రావు, బోర్డు సూపరింటెండెంట్ సురేష్, అధ్యాపకులు సాగర్, బిందు, తదితరులు పాల్గొన్నారు.

‘అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు’

కైలాస్‌నగర్: అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని అన్నారు. పట్టణంలోని బొక్కల్‌గూడలో నిర్మాణంలో ఉన్న బీఫ్ మార్కెట్ పనులను మంగళవారం పరిశీలించారు. పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు అత్తరుల్లా, ఎజాజ్, తదితరులు పాల్గొన్నారు.

‘ఎస్సీ వర్గీకరణను తుంగలో తొక్కిన బీజేపీ’

బజార్‌హత్నూర్: కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెడతామని బీజేపీ ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందని మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్‌పీ) జిల్లా కోఆర్డినేటర్ కుడల స్వామి ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 8 ఏళ్లు గడిచినా.. ఇప్పటికీ వర్గీకరణ బిల్లు ఊసే లేదన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా కో కన్వీనర్ దాసరి రాంప్రసాద్, జాదవ్ గజానంద్, గణేష్, జ్ఞానేశ్వర్, శేశరావ్, మారుతి పాల్గొన్నారు.

శాంతియుతంగా జాతర జరుపుకోవాలి

ఇచ్చోడ: శాంతియుతంగా జాతర జరుపుకోవాలని ఉట్నూర్ డీఎస్పీ నగేందర్ అన్నారు. మంగళవారం సిరిచెల్మ మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రామస్తులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. జూదం, మట్కా, మత్తు పదార్థాలను నిషేధించినట్లు తెలిపారు.

టైలర్ దినోత్సవం

బోథ్: మండల కేంద్రంలో బోథ్ మేరు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం టైలర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జెండా ఆవిష్కరించారు. టైలర్స్ దినోత్సవం విశిష్టతను మేరు సంఘం అధ్యక్షుడు గంగాధర్ వివరించారు. టైలర్స్‌కు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బోథ్ ఈవో అంజయ్య, ప్రధాన కార్యదర్శి కొట్టూరి సత్యనారాయణ, సభ్యులు గోవర్ధన్, నర్సయ్య, విలాస్, కృష్ణ, భాస్కర్, రమేష్, హన్మండ్లు, శంకర్ పాల్గొన్నారు.

‘ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్’

బోథ్: ఉచిత హామీలతో ప్రజలకు సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ ఆరోపించారు. మంగళవారం మండలంలోని ధన్నూర్ ‘ప్రజా గోస.. బీజేపీ భరోసా’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. మండల కన్వీనర్ సుభాష్ సూర్య, ప్రధాన కార్యదర్శి తుకారాం, సోషల్ మీడియా కన్వీనర్ బొరె రవీందర్, వెంకటేష్, రాజన్న, నారాయణ, రమేష్, ఆత్రం ప్రభాకర్, కోవ మాన్కు, ఏమాజీ పటేల్, రామారావ్ పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

- ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు


ఆదిలాబాద్‌టౌన్: ప్రదర్శనలు తిలకిస్తున్న ఉపాధ్యాయులు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒకరోజు కార్యశాల నిర్వహించారు. భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రము, వృక్ష శాస్త్రము, జంతు శాస్త్రము విభాగాలకు చెందిన ప్రయోగ పరికరాలను ఏ విధంగా వాడాలో వివరించారు. క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ కెప్టెన్ జగ్రామ్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, అధ్యాపకులు శ్రీనివాస్, ప్రతాప్ సింగ్, రఘునాథ్, సంతోష్ కుమార్, రమేష్, సాయి ప్రసాద్, తిరుపతి, నర్సింగరావు పాల్గొన్నారు. రసాయన శాస్త్రం ఉపన్యాసకుడు శ్రీరఘునాథ్ గారు సేకరించిన పురాతన నాణాలు, భారతీయ కరెన్సీ నోట్ల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి.

జైనథ్: మండలంలోని ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంది. మంగళవారం విద్యార్థులు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రాజెక్టులు ఎలా పనిచేస్తాయి? దాని వలన కలిగే ఉపయోగాలను వివరించారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు గిమ్మ జెడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు.

కొత్త ఆవిష్కరణలతో మేధావులు కావాలి
బజార్‌హత్నూర్: కొత్త ఆవిష్కరణలు చేపడితే గొప్ప మేధావులుగా ఎదగవచ్చని జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నేషనల్ సైన్స్‌డే సందర్భంగా చేపట్టిన ఆవిష్కరణలను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో రూ.4 లక్షలతో క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశేఖర్, ఎస్‌ఎంసీ చైర్మన్ జాంసింగ్, సుఖ్‌దేవ్, భూమేష్, నవీన్, ఉమేష్, సుభాష్, కుందన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పావని కుమారి మాట్లాడుతూ.. దేశంలో సైన్స్ అభివృద్ధి, శాస్త్రవేత్తల గొప్పతనం గురించి వివరించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి లక్ష్మణ్, అధ్యాపకులు కేశవులు, శ్రీనివాసరావు, సువర్ణ, శ్రీలత, గణేశ్, వినోద్, దినేశ్, నవీన్ పాల్గొన్నారు.

నేరడిగొండ: మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశోక్ రావ్, ఉపాధ్యాయులు గంగాభవాని, అరుణ, సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలోని టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ బాలికల పాఠశాలలో, వేదం, నాగభూషణం పాఠశాలలో, సొనాలలోని వివేకానంద పాఠశాల, కౌఠలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ అతికోద్దిన్, ప్రిన్సిపాల్ స్వర్ణలత, విద్యార్థులు పాల్గొన్నారు.

తలమడుగు: మండలంలోని ఖోడద్ జెడ్పీ పాఠశాలలో సోమవారం సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ పరికరాలతో ప్రయోగాలు నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి పూలమాలలు వేశారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, వెంకన్న, సుకుమార్, సురేఖ, లక్ష్మి, మమత, వాసుదేవ్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


జైనథ్: ప్రాజెక్ట్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: సీవీ రామన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని డైట్ వైస్ ప్రిన్సిపాల్ కిరణ్ అన్నారు. మంగళవారం డైట్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. రామన్ గొప్ప శాస్త్రవేత్తని, గొప్ప దేశభక్తుడని కొనియాడారు. ఆయన పరిశోధనల ద్వారా మొదటి ఆసియన్ సైన్స్ నోబెల్ బహుమతి పొందాడని తెలిపారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సంతోష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, శ్రీధర్‌బాబు, నాగరాజు, రంజిత్ రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.


ఉట్నూర్‌రూరల్: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పావని


నేరడిగొండ: జెడ్పీ పాఠశాలలో..


బోథ్: ప్రయోగాలను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌అర్బన్: విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణను అలవర్చుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. మంగళవారం పట్టణంలోని మహమ్మదీయ హైస్కూల్ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. క్రమశిక్షణ, పట్టుదల ఎంతో ముఖ్యమైనవన్నారు. గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటికి అనుగుణంగా కష్టపడాలని సూచించారు. అంతకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పిల్లల తల్లిదండ్రులకు బెస్ట్ పేరెంట్స్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, అశ్రాఫ్, ఇర్ఫాన్, అబుజర్, జాకీర్, జాఫర్‌ఖాన్, రఫీక్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.


బెస్ట్ పేరెంట్స్ సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

పర్సంటేజీలపైనే ప్రత్యేక దృష్టి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్

ఆదిలాబాద్: బీఆర్‌ఎస్ నాయకులు పర్సంటేజీలపైనే దృష్టి సారిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నేతాజీ చౌక్‌లో మంగళవారం నిర్వహించిన శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం 120 కోట్ల రూపాయలతో రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించినా.. అందులో కనీసం వైద్యుల నియామకం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే జోగు రామన్నను చేసిందేమీ లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు జోగు రవి, దినేష్ మటోలియా, సోమ రవి, ఆకుల ప్రవీణ్, లాలామున్న, సునందరెడ్డి, జ్యోతిరెడ్డి, శ్రీనివాస్, వేదవ్యాస్, సంతోష్, రాజేష్ పాల్గొన్నారు.

ప్రజలకు ఒరిగింది శూన్యం
జైనథ్: కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఒరిగింది శూన్యమని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం కేరిగామ గ్రామంలో ఏర్పాటు చేసిన శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. కేసీఆర్ కుటుంబం తప్పా.. ఏ ఒక్క కుటుంబం బాగు పడలేదని విమర్శించారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే జోగు రామన్న నియోజకవర్గాన్ని పట్టించుకోలేదన్నారు. గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి లోక ప్రవీణ్ రెడ్డి, నియోజక వర్గ ఇన్‌చార్జి భోయర్ విజయ్, కట్కం రాందాస్, మయూర్ చంద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పాయల్ శంకర్

నిందితుడిని శిక్షించాలి

ఇంద్రవెల్లి: వైద్య విద్యార్థి ప్రీతి మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు పరత్‌వాగ్ దత్త డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రాథోడ్ జ్ఞానేశ్వర్, రాథోడ్ అనిల్, జాదవ్ జమున నాయక్, మీర్జా జిలానిబేగ్, మడావి భీంరావ్, సోన్ కాంబ్లే బాబాసాహెబ్ పాల్గొన్నారు.

బోథ్: సైఫ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లంబాడా ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ డిమాండ్ చేశారు. సంఘం సభ్యులతో కలిసి తహసీల్దార్ అతికోద్దిన్‌కు, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు.

నేరడిగొండ: మండల కేంద్రంలో గ్రామస్తులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ప్రీతి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆదిలాబాద్‌టౌన్: ప్రీతీ నాయక్ మృతి పట్ల టీయూటీఎఫ్ సంతాపం వ్యక్తం చేసింది. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులతో నివాళులర్పించారు. నాయకులు యస్.శ్రీకాంత్, జలంధర్ రెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.

ఆదిలాబాద్: రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయని బీజేపీ నాయకుడు కంది శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం కైలాస్‌నగర్లో నిందితుడి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, దేవిదాస్, సంతోష్ ఠాకూర్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

తలమడుగు: మండలంలోని దేవపూర్ గ్రామంలో మంగళవారం వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య యజ్ఞం, వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం జరిపించారు. తెలంగాణ రాష్ట్ర ఆధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి జాదవ్ బలరాం, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ నాయకులు స్వామి, ధనుంజేయ్, కిరణ్, విట్టల్, సంతోష్, రాము, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సన్మానం
కైలాస్‌నగర్: నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావును మంగళవారం జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ సన్మానించారు. జిల్లా కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు హాజరైన ఆయన జెడ్పీ కార్యాలయాన్ని సందర్శించారు. జెడ్పీ సీఈవో బి.గణపతి, డిప్యూటీ సీఈవో రాథోడ్ రాజేశ్వర్, జెడ్పీటీసీ రాజు, జీవ వైవిధ్య మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు తిరుపతి, వెంకట్ రెడ్డి, మణికంటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌అర్బన్: ప్రపంచ టైలర్స్ డేను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని బీసీ సంఘ భవనంలో జిల్లా మేరు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ పాల్గొన్నారు. ఈమేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్నవార్ రాజు ఆధ్వర్యంలో సాజిద్‌ఖాన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్, మేరు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చేయూత
నార్నూర్: మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన కర్మన్కార్ అంబాబాయి కుటుంబానికి సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్ మంగళవారం ఆర్థిక సాయం అందించారు. ఇల్లు కూలిపోవడంతో రూ. 10 వేలు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కాంతరావు దుర్గే, ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గే మహేందర్, దళిత రత్నా అవార్డు గ్రహీత నర్సింగ్‌మోరే, మోతె రాజన్న పాల్గొన్నారు.

మల్కు సేవలు మరువలేనివి
నార్నూర్: ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో హెడ్ కుక్‌గా 40 ఏళ్లుగా సేవలు అందించిన మల్కు సేవలు మరువలేనివని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవ్‌షా అన్నారు. మంగళవారం మండలంలోని మాన్యాపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందిన మల్కును పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.

బీసీ గురుకులాన్ని అప్‌గ్రేడ్ చేయడం హర్షణీయం
జైనథ్: మండల కేంద్రంలోని బీసీ గురుకుల విద్యాలయాన్ని కళాశాలగా అప్‌గ్రేడ్ చేయడం హర్షణీయమని ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ అన్నారు. వచ్చే ఏడాది నుంచి అడ్మిషన్‌లు ప్రారంభించడం జరుగుతుందన్నారు. త్వరలోనే ప్రవేశాలకు నోటిఫికేషన్ సైతం విడుదల అవుతుందన్నారు.

కరెన్సీనోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి
ఆదిలాబాద్‌రూరల్: కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరశురాం డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలన్నారు. మంగళవారం ప్రజాపోరు రథయాత్ర జిల్లా కేంద్రానికి చేరుకుంది. కార్యక్రమంలో నాయకులు భారత్ వాఘ్మరే, రత్నజాడే ప్రజ్ఞకుమార్, రాందాస్, సోంబాయి, ఉజ్వల బాయి, రాజన్న, నారాయణ, ఉదయ్‌కుమార్, శంకర్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ
ఉట్నూర్‌రూరల్: మండలంలోని బాబాపూర్‌లో సీసీరోడ్డు నిర్మాణానికి ఎంపీపీ జైవంతరావు మంగళవారం భూమిపూజ చేశారు. నాణ్యతతో పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం నర్సరీని సందర్శించారు. ఆయన వెంట సర్పంచ్ దేవ్‌రావు, రవీందర్, విశ్వనాథ్, మనోహర్, ప్రభాకర్, విష్ణు ఉన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి
బేల: మండల కేంద్రంలో లంబాడాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జాదవ్ సీతారాం, రాథోడ్ రోహిదాస్, చౌహాన్ చరణ్, రామారావు, రవీందర్ పాల్గొన్నారు.


సైనిక్ స్కూల్‌కి విద్యార్థి ఎంపిక
నార్నూర్: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న బి. మన్విస్ అనే విద్యార్థి కోర్‌కొండ సైనిక్ స్కూల్‌కి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నప్పారెడ్డి మంగళవారం తెలిపారు. ఫిబ్రవరి 24న వచ్చిన ఫలితాల్లో కోర్‌కొండ సైనిక్ స్కూల్‌లో తొమ్మిదో తరగతిలో అర్హత సాధించినట్లు పేర్కొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ
కైలాస్‌నగర్: సాహిత్య సామ్రాట్ అన్నా భావుసాతే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 12న నార్నూర్ మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ మంగళవారం ఆవిష్కరించారు. నాయకులు సూర్యకాంత్, నాందేవ్, మోరె నర్సింగ్, దుర్గే కాంతారావు, అర్జున్, సూర్యవంశీ, కాంబ్లే లక్ష్మణ్, నర్సింగ్ మోరే, మహేందర్, కాంతారావ్, రాజు పాల్గొన్నారు.

ఉపాధి నిధులతో సీసీరోడ్ల నిర్మాణం
ఇచ్చోడ: ఉపాధి హామీ నిధులతో ప్రభుత్వం సీసీరోడ్ల నిర్మాణం చేపడుతుందని ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఇస్లాంపూర్ కాలనీలో సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ చౌహాన్ సునీత, ఉప సర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి, ఎంపీటీసీ జాహెద్, సోఫియాన్, సాబీర్ పాల్గొన్నారు.

‘బీఆర్‌ఎస్, బీజేపీతో ప్రజలు విసిగిపోయారు’

ఆదిలాబాద్‌అర్బన్: బీఆర్‌ఎస్, బీజేపీ ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ ఆరోపించారు. మంగళవారం హాథ్‌సే హాథ్ జోడో యాత్రలో భాగంగా పట్టణంలోని పిట్టలవాడ శంకర్ గుట్ట ప్రాంతంలో పర్యటించారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రైతులకు రుణమాఫీ, సొంత ఇళ్లు, స్థలం ఉంటే రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంసోద్దీన్, సంజీవ్ రెడ్డి, సంతోష్, గుడిపల్లి నగేష్, చరణ్ గౌడ్, శివాజీ, ఇలియాస్ ఖాన్, సంజయ్, సమీర్, సాదిక్, వసీం ఖాన్ పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న సాజిద్‌ఖాన్

అటెన్షన్ ప్లీజ్.. మూత్రశాలలపై పట్టింపేది?


బేల: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మరుగుదొడ్లు, మూత్రశాల నిర్వహణను ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో నిరుపయోగంగా మారాయి. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వినియోగంలోకి తీసుకోవాలని వారు కోరుతున్నారు.

- సంబంధిత అధికారి: సురేష్, పంచాయతీ కార్యదర్శి, ఫోన్: 95059 98515

గుంత పూడ్చివేత

సాక్షి ఎఫెక్ట్..

తాంసి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల వెనుక ఉన్న మురుగునీటి గుంతను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం పూడ్చివేశారు. గత నెల 17న మురుగు తొలగించండి అనే శీర్షికన అటెన్షన్ ప్లీజ్‌లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ముందుగా మురుగు నీటిని తొలగించి, మట్టితో పూడ్చి వేయించారు.


మట్టితో పూడ్చిన గుంత

వైద్య సేవల్లో ఆర్‌ఎంపీల పాత్ర కీలకం

కైలాస్‌నగర్: ప్రజలకు ప్రాథమిక వైద్య చికిత్స అందించడంలో ఆర్‌ఎంపీ వైద్యుల పాత్ర కీలకమని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. తెలంగాణ ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం టీఎన్జీవోస్ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. వైద్యుల సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై అసోసియేషన్ సభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భీముడు, ప్రధాన కార్యదర్శి నరసింహులు, వైస్ ప్రెసిడెంట్ రాజలింగం, సుధాకర్, కిరణ్ కుమార్, దేవిదాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి

- బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

ఇచ్చోడ: బీఆర్‌ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మంగళవారం అడేగామ(బి)లో మనఊరు.. మనబడి కింద రూ. 14 లక్షలతో మరమ్మతులు చేపట్టిన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పంచాయతీ భవనాలు, సీసీరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం, ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. అనంతరం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో డీఈవో ప్రణీత, తహసీల్దార్ మోహన్‌సింగ్, ఎంఈవో ఉదయ్‌రావు, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సుభద్రబాయి, సర్పంచ్ కదం వనిత, సుభాష్ పటేల్, శ్రీహరి, అడవ్ మారుతి, ముస్తాఫా, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులకు మహర్దశ
సిరికొండ: తెలంగాణ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ బడులకు మహర్దశ కలిగిందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మంగళవారం మండలంలోని సుంకిడి, పోన్న గ్రామాల్లో మనఊరు.. మనబడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతనంగా నిర్మించిన భవనాలను ప్రారంభించారు. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ బడులను అన్ని హంగులతో నిర్మించామన్నారు. కార్యక్రమంలో డీఈవో ప్రణీత సుండికి, పోన్న సర్పంచ్‌లు జాదవ్ అనిత, కనిందే చంద్రకళ, ఎంఈవో ఉదయ్‌రావు, తహసీల్దార్ సర్ఫారాజ్, ఎంపీడీవో సురేష్, తదితరులు పాల్గొన్నారు.


పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు